మహిళల ప్రగతితోనే రాష్ట్రాభివృద్ధి

- వైఎస్సార్ ఆసరాతో ఆర్థిక చేయూత
- హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు

సామర్లకోట: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. ఆసరా మూడో విడత నిధుల జమలో భాగంగా మాధవపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందన్నారు. ప్రస్తుత సీఎం జగన్ ఇచ్చిన మాటకు అనుగుణంగా రుణమాఫీ చేసి అందరి ప్రశంసలు పొందుతున్నారని తెలిపారు. మహిళల పేరునే ప్రతి పథకం అమలు చేస్తూ వారికి పెద్దపీట వేస్తున్నారన్నారు. పేదల విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. అటువంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారని చెప్పారు. పెద్దాపురం నియోజకవర్గంలో కొన్నేళ్లుగా స్థానికేతరుల పాలన సాగుతుందని, దానికి చెక్ పెట్టే విధంగా స్థానికుడైన తనకు వైఎస్సార్ సీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకునే విధంగా తాను పని చేస్తానని దొరబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మేడిశెట్టి సుగుణ అధ్యక్షత వహించగా ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం మాట్లాడారు. స్థానికులు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఎంపీడీఓ డి.శ్రీలలిత మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరాను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కును అందజేశారు. ఏపీఎం జి.ప్రశాంతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మోర్త కుమారి, ఎంపీటీసీలు మేడిశెట్టి దుర్గాదేవి, గుత్తుల కృష్ణారావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, ఎలిశెట్టి నరేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



మాధవపట్నంలో మహిళా సంఘాలకు నమూనా చెక్కు అందజేస్తున్న దవులూరి దొరబాబు తదితరులు



పెద్దాపురంలో వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

పెద్దాపురం: వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు ఆర్థిక భరోసా అందిస్తుందని పెద్దాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి అన్నారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం మెప్మా సీఎంఎం వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత సీఎం జగన్ చిత్రపటానికి స్వయం సహాయక సంఘాల సభ్యులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కులను చైర్మన్, వైస్ చైర్మన్‌ల చేతుల మీదుగా అందజేశారు. మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, కౌన్సిలర్లు కట్టా రాజుబాబు, ఆరెళ్లి వీరాఘవులు, పెంటకోట సత్తిబాబు, కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, గుర్రాల యాకోబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కొత్తపల్లి: ఉప్పాడ శివారు నాయకర్‌కాలనీకి చెందిన మైల అప్పన్న, కొత్త మాయాపట్నానికి చెందిన చోడిపల్లి సత్యవతి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసారావు ఆధ్వర్యంలో పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 3 వేల సాయాన్ని అందజేశారు. గోగు బుజ్జి, బొందు రాంబాబు, చొక్క సింగన్న, ఎల్లాజీ ఉన్నారు.

అధికారులకు అన్నదాత సత్కారం

పిఠాపురం: ఏకే మల్లవరం ఆర్బీకేలో 28 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసిన అధికారులను స్థానిక రైతులు సన్మానించారు. నిరాటంకంగా ధాన్యం కొనుగోళ్లు చేసిన ఆర్బీకే టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, ప్రోత్సహించిన తహసీల్దార్ వెంకటేశ్వరరావును ఉప సర్పంచ్ మణిబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అరిగెల రామయ్యదొరల ఆధ్వర్యంలో రైతులు సన్మానించారు. ధాన్యం దళారుల పాలు కాకుండా పూర్తి స్థాయిలో కొనుగోలు చేశారని రైతులు తెలిపారు.



ఆర్బీకే టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్‌ను సన్మానిస్తున్న రైతులు

సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- గోకివాడలో గడప గడపకూ..

పిఠాపురం: 'గడప గడపకూ మన ప్రభుత్వం' ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. ఆయన బుధవారం గోకివాడలో ప్రతి ఇంటికీ వెళ్లి వారికి అందుతున్న పథకాలను వినిపించి, అన్నీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతు గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో డ్రైన్లు, కుళాయిలు, రోడ్లు వంటి ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారని వాటిపై దృష్టి పెడుతున్నామన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్ వివక్షకు తావులేకుండా ప్రజలకు పథకాలు అందజేస్తున్నారని అన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాల పంపిణీ జరుగుతోందన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది లేకుండా అన్ని ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను అధికారులకు అందజేసి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీర్తి హరినాథబాబు, ఎంపీటీసీ వేమగిరి చిన నాగరాజు, గరగ మహేశ్వరరావు, గరగ వీరన్న వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు వైఎస్సార్ సీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొరబాబు

కరపత్రాల ఆవిష్కరణ

చేబ్రోలు శ్రీసీతారామస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకల కరపత్రాలను ఎమ్మెల్యే పెండెం దొరబాబు బుధవారం పిఠాపురంలో ఆవిష్కరించారు. ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు నిర్వహించే నవమి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు రేగేటి రామాచార్యులు, ఆలయ ఈఓ కె.సూర్యనారాయణ స్థానికులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు

సామర్లకోట: ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మాధవపట్నంలో సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మేడిశెట్టి వీరభద్రం, పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు మేడిశెట్టి దుర్గాదేవి, గుత్తుల కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో దొరబాబు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అవ్వా, తాతలను కలసి పింఛన్లు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వరుసగా బ్యాంకు సెలవులు రావడంతో వచ్చే నెల 3న పింఛన్లు ఇస్తారని తెలిపారు. అర్హత ఉంటే సచివాలయ సిబ్బంది పథకాలకు ఎంపిక చేస్తారని, రాజకీయ నాయకుల ప్రమేయం అవసరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు మద్దతు అందించాలని కోరారు. ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, సొసైటీ అధ్యక్షులు వీరంరెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.



మాధవపట్నంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

బ్రోచర్ల ఆవిష్కరణ

పెద్దాపురం మండలం తిరుపతిలో శృంగార వల్లభస్వామి కల్యాణోత్సవాలకు సంబంధించిన బ్రోచర్లను హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆవిష్కరించారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఆరో తేదీ వరకూ ఆలయంలో కల్యాణోత్సవాలు జరుగుతాయని అసిస్టెంట్ కమిషనర్ పులి నారాయణమూర్తి తెలిపారు. 1న రాత్రి స్వామివారి కల్యాణం, 2న గ్రామోత్సవం, 3న సదస్యం, 4న సామూహిక కుంకుమ పూజలు, 5న వసంతోత్సవం, బుక్కా పండుగ, అనంతరం గ్రామోత్సవం, 6న శ్రీపుష్ప యాగోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు. పెద్దాపురం జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, రాష్ట్ర వైఎస్సార్ సీపీ కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, ఎలిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

కల్యాణ రాముని చూడగ రారండి

పిఠాపురం: శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా బుధవారం వరుడిగా శ్రీరాముడు, వధువుగా సీతాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలతో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీ, పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల్లో ఉన్న సుమారు 320 రామాలయాల్లో శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. గొల్లప్రోలు మండల పరిధిలో గొల్లప్రోలులోని పురాతన, ప్రసిద్ధి చెందిన సీతారామస్వామి, మండలంలోని ప్రసిద్ధి చెందిన చేబ్రోలు సీతారామస్వామి ఆలయాల్లో కల్యాణ మహోత్సవాల సందర్భంగా భరతనాట్యం, నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను ఆయా ఆలయ కమిటీలు పర్యవేక్షిస్తున్నారు. పిఠాపురం మున్సిపాలిటీ, రూరల్ మండలాల పరిధిలో సీతారాముల కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు రామకోవెలలను సిద్ధం చేశారు. బుధవారం నుంచి ఉత్సవాలను ప్రారంభించారు. పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు.



సామర్లకోట మఠం సెంటర్‌లో వెలుగులీనుతున్న రామాలయం

సామర్లకోట: శ్రీరామ నవమి సందర్భంగా పట్టణ, మండల పరిధిలోని రామాలయాలు స్వామివారి కల్యాణోత్సవాలకు సిద్ధమయ్యాయి. ఈ మేరకు ఆలయాల వద్ద విద్యుత్తు దీపాల అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. ప్రతి వార్డులోనూ కల్యాణాలు జరుగుతాయి.

వైద్య శిబిరానికి స్పందన

సామర్లకోట: పీబీ దేవంలో వేణుగోపాలస్వామి ఆలయం వద్ద బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. దీనిని వైఎస్సార్ సీపీ నాయకుడు, ఎంపీటీసీ సభ్యుడు మలకల సూరిబాబు ఏర్పాటు చేశారు. అనపర్తికి చెందిన రామాదేవి ఆస్పత్రి వైద్యులు ఎం.రామాదేవి, జి.కృష్ణారావులు 300 మందికి వైద్య సేవలందించారు. మహిళలకు సంబంధించిన, అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు మలకల వరహాలబాబు, నాయకులు చెవ్వాకుల వెంకన్నబాబు, పేపకాయల సత్తిబాబు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలి

కొత్తపల్లి: శ్మశాన వాటికలకు స్థలాలను కేటాయించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావుకు వైస్ ఎంపీపీ చెట్టుబత్తిన సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు వినతిపత్రం అందజేశారు. కొమరగిరిలో ఎస్సీ మాదిగ కులానికి సంబంధించి శ్మశాన వాటిక లేక రోడ్డు పక్కనే ఖననం చేస్తున్నామని, దీంతో ఇబ్బందులకు గురవుతున్నామని శ్మశాన వాటిక స్థలం కేటాయించాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరుకుర్తి వెంకటలక్ష్మి, ఎస్సీ సెల్ సభ్యుడు ఎస్.రాజేష్ వినతిపత్రం అందజేశారు. కొమరగిరి శివారు నాగంపేటలో శ్మశాన వాటిక స్థలం లేక ఇబ్బంది పడుతున్నామని స్థలం కేటాయించాలంటూ అనుసూరి సత్యనారాయణ, వి.శ్రీను తదితరులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే పెండెం దొరబాబు దృష్టికి తీసుకువెళ్లి స్థలాలను కేటాయించడంతో పాటు శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పలువురికి దొరబాబు పరామర్శ

సామర్లకోట: పట్టణ, మండల పరిధిలో పలువురిని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పరామర్శించారు. పీబీ దేవంలో పబ్బిరెడ్డి, ఎడ్లపల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, ఎంపీటీసీ మలకల సూరిబాబు, సొసైటీ అధ్యక్షుడు మలకల వరహాలబాబు పాల్గొన్నారు. సామర్లకోటలో వల్లూరి సత్యేంద్రకుమార్ సంతాప కార్యక్రమంలో దవులూరి దొరబాబు, సుబ్బారావు, కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, యార్లగడ్డ జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో స్వచ్ఛత

సామర్లకోట: అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో స్వచ్ఛ సామర్లకోటను సాధిద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అన్నారు. బుధవారం జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి స్వచ్ఛ ర్యాలీని ఆమె ప్రారంభించారు. అరుణ మాట్లాడుతూ రోజూ ఇంటికి వస్తున్న పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించి ప్రజలు సహకరించాలన్నారు. మున్సిపల్ కార్యాలయం నుంచి బళ్లమార్కెట్ సెంటర్, గాంధీచౌక్ మీదుగా స్టేషన్ సెంటర్ వరకూ ర్యాలీ సాగింది. స్టేషన్ సెంటర్‌లో ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్, కోఆప్షన్ సభ్యుడు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ మేనేజర్ అచ్యుతరాజు పాల్గొన్నారు.

2న విజయజనార్దనుని కల్యాణం

కొత్తపల్లి: రమణక్కపేటలో శ్రీ, భూ సమేత విజయజనార్దన స్వామి కల్యాణ మహోత్సవాలు ఏప్రిల్ ఒకటి నుంచి ఏడో తేదీ వరకూ నిర్వహించనున్నట్లు దేవదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి బాదం శ్రీనివాస రామచంద్రరావు తెలిపారు. 1న ప్రత్యేక పూజలు, అంకురార్పణ, ధ్వజారోహణ, 2న గ్రామోత్సవం, ప్రత్యేక పూజలు, స్వామివారి దివ్య కల్యాణం ఉంటాయని తెలిపారు.

నాణ్యతగా అభివృద్ధి పనులు

పెద్దాపురం: స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని మున్సిపల్ అధికారులను పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ ఆదేశించారు. అనంతరం ఆదిత్య స్కూల్ రోడ్డు నిర్మాణ పనులు, డ్రైన్లు, కల్వర్టుల అభివృద్ధి పనులను పరిశీలించారు. కౌన్సిలర్ కట్టా రాజుబాబు, కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, ముమ్మన ప్రకాష్ ఉన్నారు.